క్లుప్తంగా

కొణిజర్ల సొసైటీలో 277 మందికి రుణమాఫీ

కొణిజర్ల: కొణిజర్ల సొసైటీ పరిధిలోని కొణిజర్ల, లాలాపురం, పెద్దగోపతి, సింగరాయపాలెం, తనికెళ్ల సర్కిల్ పరిధిలలోని 277 మంది రైతులకు రుణమాఫీ చేసినట్లు సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి తెలిపారు. బుధవారం గోపవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో సుమారు రూ.82,42,659 రుణాలు మాఫీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నెల్లూరి రమేష్, ఏఓ డి.బాలాజీ, సొసైటీ సీఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిభ చాటాలి

మధిర: విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రతిభను చాటాలని మాటూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు చెరుపల్లి శ్రీహరి తెలిపారు. మధిర మండల స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను బుధవారం ఆయన పాఠశాలలో అభినందించి వారికి మెమెంటోలను అందించారు. ఖోఖో పోటీల్లో విద్యార్థులు రాణించడానికి కృషి చేసిన పీఈటీ రమాదేవిని కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తుమ్మలను కలిసిన కొండూరు సుధాకర్



మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న సుధాకర్

సత్తుపల్లి: సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ బుధవారం గండుగులపల్లి గ్రామంలోని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కొండూరు సుధాకర్‌ను తుమ్మల శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అప్పారావు, ముత్తారెడ్డి, కోటేశ్వరరావు, రవీందర్‌రెడ్డి, అమ్ములు, కిషోర్, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, రమణ, నాగరాజు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ



ఏన్కూరు: ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్సై రవి

సత్తుపల్లిరూరల్/ఏన్కూరు: హైదరాబాద్‌లో అక్టోబర్ 6,7,8 తేదీల్లో జరిగే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్లను బుధవారం సత్తుపల్లిలోని హరి ఫొటో స్టూడియోలో ఫొటో గ్రాఫర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సాలి కృష్ణస్వామి ఆధ్వర్యంలో.. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆవిష్కరించారు. అదే విధంగా ఏన్కూరులో ఎస్సై బాదావత్ రవి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కల్కి వెంకటేశ్వరరావు, కనకారావు, హరి, యూనియన్ కోశాధికారి నాగరాజు, కరుణబాబు, మాజీ అధ్యక్షులు సుమాంజలి రాము, నర్సింహారావు, భాష, నరేష్, ఫణి, నాగేశ్వరరావు, కిరణ్, బీరెల్లి పరమేష్, జగన్, రామారావు, సైదా, రవి, గోపికృష్ణ పాల్గొన్నారు.

అర్హులకు లబ్ధి చేకూర్చాలి

ఎర్రుపాలెం: రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో అర్హులకు మాత్రమే లబ్ధి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత బంధు, బీసీ, మైనార్టీ బంధు పథకాలు, గృహలక్ష్మి పథకం అమలు ప్రభుత్వం నిర్దేశించిన ఉత్తర్వులకు లోబడి ఎంపిక జరగాలన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు గామాసు జోగయ్య, నాగులవంచ వెంకట్రామయ్య, రామిశెట్టి సురేష్, తదితరులు ఉన్నారు.

అక్రమ కట్టడాలను నిలిపివేయాలి

బోనకల్: మండలంలోని గోవిందాపురం గ్రామపంచాయతీలో పంచాయతీ అనుమతి లేకుండా కడుతున్న అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి బందం వెంకటరమణ మాట్లాడుతూ.. గ్రామంలో రామాలయానికి పాలక వర్గం అనుమతి లేకుండా నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై రామాలయానికి నోటీసును అంటించారు.

చంద్రుపట్లలో సీసీ రోడ్ల నిర్మాణం

కల్లూరురూరల్: మండలంలోని చంద్రుపట్ల గ్రామానికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చొరవతో నిధులు విడుదలయ్యాయి. ఈ నిధులతో బుధవారం గ్రామంలో బీసీ, ఎస్సీ కాలనీల్లో గ్రామశాఖ ఆధ్వర్యంలో సీసీ రోడ్ల పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి.ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, కొమ్మినేని రాము, గోసు రమణయ్య, రవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జై బై.. గణేశా



వైరా: కోలాటం ఆడుతున్న మహిళలు

వినాయకుడి నిమజ్జన వేడుకలు

మండలంలోని పలు గ్రామాల్లో గణేశ్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహాలకు బుధవారం ఘనంగా నిమజ్జనాన్ని నిర్వహించారు. మండపాల్లోని వినాయకుడి విగ్రహానికి తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలతో పాటుగా అన్నదానాలు నిర్వహించారు. వినాయకుడి విగ్రహ నిమజ్జ కార్యక్రమంలో భాగంగా.. ట్రాక్టర్‌ను కొబ్బరి ఆకులతో అలంకరించి డప్పువాయిద్యాలతో, బాణసంచాల నడుమ.. రంగులు చల్లుకుంటూ.. గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సమీపంలో ఉన్నటువంటి మున్నేరు, చెరువుల్లో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. - సాక్షి నెట్‌వర్క్



బోనకల్: గణనాథుడిని నిమజ్జనం చేస్తున్న కమిటీ సభ్యులు



చింతకాని: మత్కేపల్లిలో వినాయకుడి శోభాయాత్రలో ఉత్సవ కమిటీ సభ్యులు



సత్తుపల్లిటౌన్: శ్రీకృష్ణమందిరం వినాయక పూజల్లో మున్సిపల్ కమిషనర్ మహేష్



వైరా: శోభాయాత్రలో కేరళ వాయిద్యాలతో వెళ్తున్న గణనాథుడు



సత్తుపల్లిరూరల్: అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ రామానుజం



మధిర: గంధశిరిలో నిమజ్జనానికి బయలుదేరిన మహిళలు, భక్తులు



వేంసూరు: అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, తదితరులు



కారేపల్లి: యాదవ్‌నగర్‌లో.. వేలంలో దక్కించుకున్న లడ్డూను అందజేస్తున్న కమిటీ సభ్యులు



ఏన్కూరులో..



పెనుబల్లి: రజక సంఘం ఆధ్వర్యంలో.. ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం



ఎర్రుపాలెం: రామన్నపాలెంలో.. అన్నదానం



తల్లాడ: రామానుజవరంలో.. అన్నం వడ్డిస్తున్న సర్పంచ్ కోటారెడ్డి, వైస్ ఎంపీపీ శివపార్వతి

నిమజ్జన వేళ.. జాగ్రత్త సుమా..

సత్తుపల్లిటౌన్: వినాయక నవరాత్రి ఉత్సవాలు వాడవాడలా ఉత్సాహంగా జరుగుతున్నాయి. దీంతో ఉత్సవ కమిటీలు నిమజ్జన వేళ అప్రమత్తంగా లేకపోతే విషాదం జరిగే అవకాశం ఉంది. ఊరేగింపు సమయంలో చెరువులు, కాలువల వద్ద జాగ్రత్తలు పాటించటం ఎంతో అవసరం.

పాటించాల్సిన జాగ్రతలు

- మండపాల వద్ద, విగ్రహాలు తరలించే సమయంలో విద్యుత్ తీగలతో అప్రమత్తంగా ఉండాలి.
- విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో ఈత వచ్చినవారు మాత్రమే నీటిలోకి దిగాలి.
- చెరువు కట్టలపై వాహనాలతో వెళ్లేటప్పుడు దిగబడుతుందో లేదో చూసుకుంటూ విగ్రహాలు ఒరగకుండా గమనిస్తుండాలి.
- ఈతరాని వారు చెరువులు, కాలువలకు దూరంగా ఉంచాలి.
- పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.
- గుండె సంబంధిత ఇబ్బందులు ఉన్నవారు. పెద్దపెద్ద డిజే శబ్దాలకు దూరంగా ఉండాలి.

అన్ని ఏర్పాట్లు చేశాం..



సత్తుపల్లిలోని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు స్థానిక తామర చెరువువద్ద అన్ని ఏర్పాట్లు చేశాం. లైటింగ్ ఏర్పాటు చేసి, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాం. పారిశుద్ధ్య నిర్వాహణకు సిబ్బందిని నియమించాం. తాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

– కె.సుజాత, మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి

శ్రమదోపిడీ చేస్తున్నారు..

సత్తుపల్లిరూరల్: సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులను కాంట్రాక్టర్లు శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని.. కనీస వేతనం అమలు చేయటం లేదని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ ఆరోపించారు. బుధవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీలోని సమంతా కంపెనీలో డీఎల్‌ఆర్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డీఎల్ ఆర్ కార్మికులు ఏడు గంటల నుంచి మూడు గంటల వరకు టైమింగ్స్‌ని సింగరేణి యాజమాన్యం ఎనిమిది నుంచి నాలుగింటికి వరకు మారటంతో కార్మికులు ఏడు నుంచి మూడు గంటల టైమింగ్స్ డీఎల్‌ఆర్‌కు ఇవ్వాలని, అంతేకాకుండా సమాన



మాట్లాడుతున్న నిమ్మటూరి రామకృష్ణ

పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను కాంట్రాక్టర్ వర్క్‌సీట్లో ఉన్న పని కాకుండా వివిధ పనులకు ఉపయోగిస్తున్నారన్నారు. కార్యక్రమంలోకాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

8వ రోజుకు చేరిన సమ్మె

సత్తుపల్లిరూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని చేపడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె బుధవారం ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడారు. పెడింగ్ బిల్లులు, మెనూ చార్జీలు వేతనాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు టి.రామారావు, కె.బసవయ్య, సీపీఐ మండల కార్యదర్శి టి.యోబు, మధ్యాహ్న భోజన వర్కర్స్ సీనియర్ నాయకురాలు రహీమున్నీసా, జరీనా, శ్రీలత, అనసూయ, రాములమ్మ, సక్కుబాయి, సీత, దేవి, శివ, కుమారి, కృష్ణవేణి, కనకదుర్గ, పద్మ, సుందరమ్మ పాల్గొన్నారు.

రైతులు రెన్యూవల్ చేయించుకోవాలి



పురుగుమందుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న ఏడీఏ బాబురావు

కారేపల్లి: రుణమాఫీ పొందిన రైతులు ఆయా బ్యాంకుల్లో రెన్యూవల్ చేయించుకోవాలని వైరా ఏడీఏ వి.బాబురావు అన్నారు. బుధవారం కారేపల్లి, మాధారం ఎస్‌బీఐ బ్యాంకులను ఆయన సందర్శించి, రుణమాఫీ పొందిన రైతుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రుణమాఫీ పొందిన రైతులకు రెన్యూవల్ చేస్తు, వారికి సాగుపెట్టుబడి కింద తిరిగి పంటరుణాలు అందజేయాలని సూచించారు. ఇప్పటి వరకు మండలంలో 2,914 మంది రైతులకు రూ.18.31 కోట్లు రుణమాఫీ రైతుల ఖాతాల్లో జమ అయ్యిందన్నారు. అనంతరం కారేపల్లిలో పురుగుమందు, ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఆయన వెంట ఏఓ కె.ఉమామహేశ్వరరెడ్డి, ఏఈఓ లు దివ్య, షాహీన్, నరేష్, ప్రకాశం, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ ఫిల్మ్ పోటీల్లో ఉత్తమ నటుడి అవార్డు

సత్తుపల్లిరూరల్: తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ విజయవాడ వారి ఆధ్వర్యాన ఈ నెల 23, 24వ తేదీల్లో నిర్వహించిన పోటీల్లో 'అణగారిన జీవితాల్లో అక్షర జ్యోతి'షార్ట్ ఫిల్మ్‌లో సత్తుపల్లికి చెందిన చిట్టూరి యుగంధర్‌కు ఉత్తమ నటుడి అవార్డు దక్కింది. ఈ షార్ట్‌ఫిల్మ్ కు దర్శకుడు, నిర్మాతగా ప్రత్తిపాటి మల్లన్న వ్యవహరించారు. హీరోగా చిట్టూరి యుగంధర్, హీరోఇన్‌గా సునీత, కావ్య కూతురుగా, రాంబాబులు గ్రామస్తుడిగా పాత్రల్లో నటించారు. చదువుతో పేద కుటుంబం నుంచి ఒక డాక్టర్‌గా, ఇంజనీర్‌గా ఎలా విజయాలు సాధించారో ఈ షార్ట్‌ఫిల్మ్ చిత్రీకరించటం జరిగిందని నిర్మాత మల్లన్న తెలిపారు. బుధవారం సత్తుపల్లిలో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్న చిట్టూరి యుగంధర్‌ను నిర్మాత, దర్శకుడు మల్లయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో వంశీ, స్థానిక నటులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడిగా నాగేశ్వరరావు



నిమ్మల నాగేశ్వరరావు

ఏన్కూరు: మండల ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడిగా రేపల్లెవాడకు చెందిన నిమ్మల నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు బలమూరి వెంకట నరసింగరావు నియమకపత్రం అందించారు.

రుణమాఫీ అమలు చేయాలని ధర్నా

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి గ్రామంలోని ఐఓబీ బ్యాంక్ వద్ద ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని వెంటనే అమలు చేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కనీసం 70శాతం మందికి కూడా రుణమాఫీ నగదు జమకాలేదని.. కొందరికీ కనీసం వడ్డీకి కూడా సరిపోవడం లేదన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకుడు తాతా బాస్కర్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, వెంకటకోటారెడ్డి. ఐలూరి కృష్ణారెడ్డి, గంటల వెంకటాచారి, సత్యనారాయణరెడ్డి, రవి, ఆదినారాయణ, కోటారెడ్డి, చలపతిరెడ్డి, జీవరత్నం, దూళ్ల జనార్ధన్, దర్గయ్య పాల్గొన్నారు.



కుర్నవల్లి ఐఓబీ బ్రాంచ్ వద్ద ధర్నా చేస్తున్న రైతులు

గుండెపోటుతో వ్యక్తి మృతి

వేంసూరు: గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని అడసర్లపాడు శివారులో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కల్లూరు మండలం లోకవరం గ్రామానికి చెందిన కోట ఉపేంద్ర (28), కోళ్ల వ్యాన్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. బుధవారం తెల్లవారు జామున అడసర్లపాడులో కోళ్లు దిగుమతి చేసి కోండ్రుపాడు వైపు వెళ్తుండగా.. గుండె పోటు రావడంతో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై జయబాయి తెలిపారు.

సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష

బోనకల్: అభివృద్ధి,సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో బుధవారం వివిధ పార్టీల నుంచి కమల్‌రాజ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక కార్యక్రమాలను రూపకల్పన చేయడం జరిగిందన్నారు. అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని, వారి ఆశీర్వాదంతో మూడోసారి కూడా పార్టీ గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బందం శ్రీనివాసరావు, మండలాధ్యక్షుడు చేబ్రోలు మల్లిఖార్జున్, మోదుగుల నాగేశ్వరరావు, తమ్మారపు బ్రహ్మయ్య, దొప్ప కృష్ణ, వేమూరి ప్రసాద్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నుంచి బీఆర్‌ఎస్‌లోకి..

కొణిజర్ల: మండలంలోని సింగరాయపాలెంలో సీపీఎంకి చెందిన పలు కుటుంబాలు.. బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు మట్టా శ్రీను, అలవాల తిరుమలారావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నాగేశ్వరరావు, పర్సగాని బాబూరావు, ఎల్లయ్య, రామకృష్ణ, శ్రీను తదితరులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.



బోనకల్: మహిళకు పార్టీ కండువా కప్పుతున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు



మాట్లాడుతున్న చైర్ పర్సన్ మొండితోక లత

మధిర: మధిర మున్సిపల్ కార్యాలయంలో బుధవారం పారిశుద్ధ్య సిబ్బందికి హెల్త్ క్యాంపు నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, కమిషనర్ అంబటి రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ శిబిరంలో పలువురికి రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో బాలికలకు..

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాలలోని పలువురు బాలికలకు డాక్టర్ వీరబాబు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పీరియడ్స్ రెగ్యులర్ లేని బాలికలను గుర్తించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల సూపరిండెంట్ కె.సరిత, హెచ్‌ఈఓ సదాశివరావు, హెల్త్ సూపర్‌వైజర్ జె.వెంకటేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వరరెడ్డి, ఏఎన్‌ఎం స్నేహ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

చింతకాని/మధిరరూరల్/ఎర్రుపాలెం: ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మడుపల్లి గోపాలరావు, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు శీలం నరసింహారావు, సీఐటీయూ మండల కార్యదర్శి సగ్గుర్తి సంజీవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతకాని మండలలోని తహసీల్ ఎదుట, మధిరరూరల్ మండలంలోని మాటూరుపేట పీహెచ్‌సీ వద్ద ఆశాలు చేపట్టిన నరవధిక సమ్మె బుధవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా చింతకాని తహసీల్ నుంచి పీహెచ్‌సీ వరకు ప్రదర్శన నిర్వహించి ధర్నా చేపట్టారు. అదే విధంగా మధిరలో పీహెచ్‌సీ వైద్యుడు శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. ఎర్రుపాలెంలోని బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఎదట ఆశాలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశాల సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని, వారికి కనీస వేతనం రూ.18 వేలు, హెల్త్‌కార్డులు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే పెద్దెత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు దేశబోయిన ఉపేందర్, ఆశా కార్యకర్తలు కొప్పెర కమల, ఈశ్వరి, ఉమ, సృజన, లక్ష్మి, అరుణ, సుజాత, భారతి, పద్మ, గరికపాటి ఏసుమణి, విజయ, మరియమ్మ, వీరబాలమ్మ, వెంకట్రావమ్మ, భాయమ్మ, చైతన్య, రోజా, వెంకటనర్సమ్మ, యూనియన్ నాయకుడు వడ్రాణపు మధు తదితరులు పాల్గొన్నారు.



మధిరరూరల్: వైద్యాధికారి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఆశా కార్యకర్తలు

నూతన బస్టాండ్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్సై, డీఎం

కల్లూరు: కల్లూరులోని నూతన బస్టాండ్‌లో మూడు సీసీ కెమెరాలను బుధవారం ఎస్సై రఘు, ఆర్టీసీ సత్తుపల్లి డిపో మేనేజర్ యూ.రాజ్యలక్ష్మిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలనే సంకల్పంతో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్సై రఘు మాట్లాడుతూ.. టెక్నాలజీ పరంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో కల్లూరు బస్టాండ్ మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండడం హర్షించదగ్గ విషయమన్నారు. పంచాయతీ వార్డు సభ్యుడే దార్ల నరసింహారావు రూటర్‌తో సహా రెండు సీసీ కెమెరాలు, సొంటి సుబ్బారావు ఒక సీసీ కెమెరా అందించగా దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ రవి, సిబ్బంది కిన్నెర ఆనంద్, కంచి సాంసన్, ట్రాఫిక్ గైడ్ వెంకటేశ్వరరావు, బాలాజీ, హరి తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్‌దారుల నిరసన

మధిరరూరల్: వ్యవసాయ పంట రుణాల కింద ఉన్న బ్యాంకు ఖాతాలను బ్లాక్ చేసి పెన్షన్ నిలిపివేయడంతో రైతులు, పెన్షన్‌దారులు బుధవారం దెందుకూరులో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ) వద్ద నిరసన తెలిపారు. వృద్ధాప్య పెన్షన్‌దారులు పలుమార్లు బ్యాంకుకు వెళ్లి పెన్షన్ రాలేదని బ్యాంకు మేనేజర్‌ని అడగ్గా క్రాప్‌లోను తీరిస్తేనే పెన్షన్ ఇస్తామని సమాధానం చెబుతున్నట్లు పలువురు పెన్షన్‌దారులు ఆరోపించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ.. రుణమాఫీ వస్తుందని, ప్రస్తుతం ఇల్లు గడవడం లేదని, పెన్షన్ ఇవ్వాలని అడిగితే నేను రెగ్యులర్ మేనేజర్‌ని కాదని ఇన్‌చార్జ్ మేనేజర్ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వడ్రాణపు మధు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న పెన్షన్‌దారులు

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

మండలంలోని పలు గ్రామాల్లోని పలువురు నాయకులు, అధికారులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బాపూజీ చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువరు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల్లో ప్రముక పాత్ర పోషించి.. దేశ సేవకు అంకితమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. - సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిరూరల్: 15వ బెటాలియన్‌లో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కమాండెంట్ వెంకట్రాములు, అధికారులు



తల్లాడ: నివాళులర్పిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, తదితరులు



ముదిగొండలో..



వైరారూరల్ మండలంలో..